క్లుప్తంగా

జెడ్పీ హైస్కూల్‌లో డీఈవో తనిఖీ



మధ్యాహ్నభోజనం పరిశీలిస్తున్న డీఈవో

కథలాపూర్: మండలంలోని జెడ్పీ హైస్కూల్‌లో డీఈవో రాము మంగళవారం తనిఖీ చేశారు. హైస్కూల్‌లో ఎస్సెస్సీ పరీక్ష కేంద్రం ఏర్పాటుకు తరగతి గదులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని నిర్వాహకులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎం కప్ మండలస్థాయి క్రీడలను పరిశీలించి వ్యాయమ ఉపాధ్యాయులతో చర్చించారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ, ఎంఈవో శ్రీనివాస్, ఇన్‌చార్జి హెచ్‌ఎం దరందీప్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాయికల్‌లో సామాజిక తనిఖీ ప్రజావేదిక



ప్రజావేదికలో అడిషనల్ డీఆర్డీవో,అధికారులు

రాయికల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 32 గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులను వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్, ఎంపీడీవో చిరంజీవి, అంబుడ్స్‌మెన్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దేవేందర్‌రెడ్డి, ఎస్‌ఆర్పీ సురేందర్, దివ్య పాల్గొన్నారు.

హిందువులపై దాడులను నిరసిస్తూ ఆందోళన



పతాకం దహనం చేస్తున్న నాయకులు

మెట్‌పల్లి: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మంగళవారం హిందూ జాగృతి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జాతీయ పతాకాన్ని దహనం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ హిందువులపై దాడులు జరగకుండా అక్కడి ప్రభుత్వం తీసుకోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోహార్ తుక్కారాం, గుంటుక గంగాధర్, గట్టడి విజయ్, ఇల్లెందుల కృష్ణమాచారి, గుంటుక సదాశివ్, కొండెపు శ్రీనివాస్ తదితరులున్నారు.

కొండగట్టులో సినీ డైరెక్టర్ శ్రీకాంత్ పూజలు



కొండగట్టులో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల

కొండగట్టు: జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని ప్రముఖ దర్శకుడు , దసరా మూవీ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల, నిర్మాత మూర్తి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి గోత్రనామాలపై వేదమంత్రాలు చదివి అనంతరం తీర్థ ప్రసాదం అందజేసి శాలువతో సత్కరించారు.

యువత జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి

గొల్లపల్లి: ఎస్పీ కార్యాలయ ఆవరణలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సతీశ్‌కుమార్ అన్నారు.మండలంలోని భీంరాజ్‌పల్లిలో నిరుద్యోగ యువతకు జాబ్‌మేళాపై అవగాహన కల్పించారు. సుమారు 50 కంపెనీలతో 2 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుమార్, కందిస్వామి,లచ్చయ్య, సత్తయ్య, వెంకటేశం, సామల జనార్దన్ పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం



కోరుట్ల మండలంలో క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న టీచర్లు

కోరుట్ల/కోరుట్లరూరల్/రాయికల్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం/మేడిపల్లి/సారంగాపూర్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలు వివిధ మండలాల్లో బుధవారం ప్రారంభించారు. కోరుట్ల పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, కథలాపూర్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో, ఇబ్రహీంపట్నం క్రీడా మైదానంలో, బీమారం , బీర్‌పూర్ మండలాల్లో ఎంపీడీవోలు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవోలు, ఎస్సైలు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ మండలస్థాయి పోటీలు బుధవారం మినీస్టేడియంలో ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో రమాదేవి తెలిపారు. మూడు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.



సారంగాపూర్: కబడ్డీ ఆడుతున్న బాలికలు





ఇబ్రహీంపట్నం, కథలాపూర్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు

గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



పోటీలు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

ధర్మపురి: గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురిలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎంకప్ మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల్లో నెలకొన్న నైపుణ్యాలను వెలికితీసి ప్రపంచ స్థాయి క్రీడాకారులగా తీర్చిదిద్దడానికే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతీ పాఠశాలలో విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేసిందని అందుకే రాష్ట్రంలో ఉన్నటువంటి పది వేల మంది పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వంపై ఎంత భారం పడినప్పటికీ విద్య, క్రీడల పట్ల రాజీపడే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ కృష్ణ చైతన్య, కౌన్సిలర్లు నాగలక్ష్మి, పద్మ, అరుణ, ఉమారాణి, నాయకులు వేముల రాజు, ఎంఈవో సీతామహాలక్ష్మి, హెచ్‌ఎం మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం





ధర్మపురిలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు కోనాపూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



మల్లాపూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ధర్మపురి/పెగడపల్లి/మల్లాపూర్/బుగ్గారం/సారంగాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడంపై మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పలు చోట్ల తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు పక్కన బెట్టి బీఆర్‌ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను మార్చే పనిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్



మాట్లాడుతున్న సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువులో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని సీఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందాలు మూఢ నమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, ట్రాఫిక్ రూల్స్ తదితర వాటి గురించి వివరించి అవగాహన కల్పించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చాలా మంది డ్రగ్స్‌కు అలవాటు పడుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. గ్రామాల్లో గంజాయి అమ్మకాలు, వినియోగించే వారి సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, సమాచారమిచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపన్యాసకులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



భూమిపూజ చేస్తున్న నర్సింగరావు

మెట్‌పల్లిరూరల్: నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, గండి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రామానుజం, నాయకులు రాజేంధర్,స్వామి,నారాయణ,ప్రతాప్‌రెడ్డి,గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుచేయాలి



వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్ష నాయకులు

మల్లాపూర్: జగిత్యాల జిల్లాకు మంజూరైన నవోదయ విద్యాలయాన్ని మల్లాపూర్ మండలంలో ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు,మేధావులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాలకు మంజురైన నవోదయ విద్యాలయాన్ని మల్లాపూర్‌కి కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అఖిలపక్ష నాయకులతో కలిసి నవోదయ విద్యాలయ సాధన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎంపీ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అన్ని పార్టీల ఇన్‌చార్జీలను కలిసి వినతిపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్ వీర్‌సింగ్‌కి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ.సాదుల్లా, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

'12 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చూపిస్తారా?'

మల్లాపూర్: మండలానికి రూ.12కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చానంటున్న నర్సింగరావు.. ఆ పనుల శంకుస్థాపనలు చూపిస్తారా.? అంటూ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ సవాల్ విసిరారు. మంగళవారం మల్లాపూర్‌లో మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే ప్రజలు వరుసగా ఆశీర్వదిస్తున్నారని హితవు పలికారు.

ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి

జగిత్యాల: ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జేసీ గౌతమ్‌రెడ్డి అన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన టీఎన్జీవో సంఘం నాయకులు మంగళవారం జేసీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, మహబూబ్, సాహెద్ బాబు, మహేందర్, రవికుమార్ పాల్గొన్నారు.

విద్యాశాఖలో విలీనం చేయాలి

జగిత్యాలటౌన్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ సర్వీసులను క్రమబద్ధీకరించి విద్యాశాఖలో విలీనం చేయాలని సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, పే స్కేల్ అమలు, రూ.20 లక్షల ఆరోగ్యబీమా తదితర డిమాండ్లతో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల అరెస్ట్

రాయికల్: ఆశా కార్యకర్తల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లో చేపట్టిన ఆందోళనకు వెళ్తున్న ఆశా కార్యకర్తలను ఎస్సై సుధీర్‌రావు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు వనిత, సుష్మ, సుజాత, లావణ్య, నీలిమ పాల్గొన్నారు.

20 మంది ఆశా వర్కర్ల బైండోవర్

జగిత్యాలక్రైం: తమ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధం కాగా, పట్టణ పోలీసులు 20 మంది ఆశా వర్కర్లను ముందస్తుగా అరెస్ట్ చేసి బైండోవర్ చేసినట్లు పట్టణ సీఐ వేణుగోపాల్ తెలిపారు

డీఎల్‌పీవోగా చంద్రశేఖర్

ఇబ్రహీంపట్నం: డివిజన్ పంచాయతీ అధికారిగా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో చంద్రశేఖర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఆయన డీఎల్‌పీవోగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.

క్రీడాకారులకు అభినందన

జగిత్యాల: లక్షెట్‌పేటలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూపోటీల్లో జగిత్యాలకు చెందిన విద్యార్థులు మనప్‌కుమార్, బుర్ర కనిష్క, మన్విత ప్రథమస్థానంలో నిలువగా వివేకానంద స్టేడియం వాకర్స్ అసోసియేషన్ వారు మంగళవారం అభినందించి,సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చుక్క నవీన్, గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందిస్తున్న నర్సింగరావు

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన పంజాల నర్సాగౌడ్ అనారోగ్యంతో మోకాలి చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. ఆయనకు రూ.1.5 లక్షల ఎల్‌వోసీ మంజూరు కాగా, మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేశ్ గౌడ్, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, పంజాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం చేస్తున్న అర్చకులు

జగిత్యాలజోన్: జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్‌లో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్త జన సందోహం మధ్య హోమం నిర్వహించారు. అనంతరం, డప్పు చప్పుళ్ల మధ్య దేవత మూర్తులను ఊరేగించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.



జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లు ఆటో పార్కింగ్ అడ్డాలుగా మారాయి. పట్టణంలోని పలు బస్ షెల్టర్ల ఎదుట ఆటోల పార్కింగ్‌తో బస్సుల రాకకోసం వేచిచూసే ప్రయాణికులు ఎండకు, వానకు రోడ్డుపైనే నిలబడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటోవాలాలు బస్ షెల్టర్ ఎదుట తమ ఆటోలను పార్క్ చేసి వాటిలోనే భైటాయిస్తుండటంతో మహిళలు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఆర్టీసి, ట్రాఫిక్ అధికారులు చొరవ తీసుకుని బస్ షెల్టర్ల ఎదుట ఆటోల పార్కింగ్‌ను నియంత్రించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాంచంద్రం, ట్రాఫిక్ సీఐ,జగిత్యాల, సెల్ నంబర్: 7569188945

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

నెరవేరిన కొడిమ్యాల మండలవాసుల కల



అంబులెన్స్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

కొండగట్టు: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొడిమ్యాల మండల వాసులు కోరిక మంగళవారం తీరింది. ప్రభుత్వం మండలానికి మంజూరు చేసిన 108 అంబులెన్స్ ను మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఏళ్లుగా ఎంతో మంది నాయకులను ప్రజలు కోరినా అంబులెన్స్ మాత్రం మంజూరు కాలేదు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే చొరవ తీసుకుని మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల ప్రజలకు అత్యవసర సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పరమేశ్వరి, నాయకులు రాజనర్సింగరావు, ముత్యం శంకర్, జీవన్ రెడ్డి, పాల్గొన్నారు.

మల్యాల మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు అందజేశారు.

• గ్రామపంచాయతీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణ

సారంగాపూర్: మండలంలోని గణేష్‌పల్లి గ్రామాన్ని నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడంపై మంగళవారం మండల అధికారులు మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో అభిప్రాయాలు సేకరించారు. ఇప్పటి వరకు పోతారం శివారు గ్రామంగా ఉన్న గణేష్‌పల్లిను నూతన పంచాయతీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తమ వాదనను బలంగా వినిపించారు. అనంతరం అధికారుల సమక్షంలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఆర్‌ఐ భాస్కర్‌రావు, ఎంపీవో శశికుమార్‌రెడ్డి, రామారావు, జోగినపల్లి సుధాకర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

•టీఎన్జీవో నూతన కార్యవర్గానికి అభినందన

జగిత్యాల: జగిత్యాల జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడిగా నాగేందర్‌రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టగా సోమవారం తెలంగాణ నాన్‌గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమాధికారి బోనగిరి నరేశ్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షుడిగా గరిగంటి రవి, కోశాధికారి గణేశ్, రవీందర్, ఆనందం, రాజ్‌కుమార్, అశోక్‌కుమార్, సంతోష, శైలజ పాల్గొన్నారు.

• అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

మెట్‌పల్లి: పట్టణంలో మినీ స్టేడియంకు సంబంధించిన స్థలంలో చేపడుతున్న నిర్మాణాన్ని అడ్డుకోవాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి మంగళవారం కోరారు. స్టేడియం పార్కింగ్‌కు కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపడితే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

•రాజకీయ పార్టీలతో అధికారుల సమావేశం

మేడిపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల కోసం తుది ఓటరు జాబితాపై సలహాలు, సూచనలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో డిసెంబర్ 12న పంచాయతి రాజ్ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో పద్మజ తెలిపారు.

సారంగాపూర్: గ్రామపంచాయతీ ఎన్నికలపై సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని వివిధ పార్టీల నాయకులతో ఈ నెల 12న సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయా మండలాల ఎంపీడీవోలు గంగాధర్, లచ్చాలు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

•ఏబీవీపీ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాలటౌన్: ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్‌తో కలిసి రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 23,24,25 తేదీల్లో సిద్దిపేటలో జరగనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాజు, జోనల్ ఇన్‌చార్జీలు నిఖిల్, పునీత్, సిద్దార్థ, అజయ్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

• ముగిసిన బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు

జగిత్యాల: జిల్లా కేంద్రంలో జరుగుతున్న నాలుగో తెలంగాణ సీనియర్ ఉమెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ముగిశాయి. డిసెంబర్ 7న ప్రారంభమైన ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో 18 జిల్లాలు పాల్గొన్నాయి. ముఖ్య అతిథిగా హైదరాబాద్ జేఎన్‌టీయూ సెక్రటరీ దిలీప్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, గంగారెడ్డి, వెంకటేశ్, సుధాకర్, గౌతమ్ పాల్గొన్నారు.

• నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్‌లో బుధవారం వేంకటేశ్వరస్వామి కల్యాణమండపంలో ప్రతిమ ఫౌండేషన్, ప్రతిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ విజయ మంగళవారం తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

• విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ

జగిత్యాలరూరల్: మండలంలోని గుత్రాజ్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు మంగళవారం గల్ఫ్ జిందగి వ్యవస్థాపకురాలు రుద్రపాటి అపర్ణ తన జన్మదినం పురస్కరించుకుని విద్యార్థులకు 25 స్పోర్ట్స్ డ్రెస్‌లు, దుబాయ్‌లో ఉంటున్న గుత్రాజ్‌పల్లి విద్యార్థులు 25 స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• నిరుపేద యువతి పెళ్లికి ఆర్థికసాయం

మేడిపల్లి: ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవత్వం చాటుకున్నారు. వల్లంపల్లి గ్రామానికి చెందిన అందె రుచిత పెళ్లికి ఆర్థికసాయం చేసి ఆసరాగా నిలిచారు. గతంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన రుచిత వివాహం బుధవారం నిశ్చయం కాగా, ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతున్నారని స్థానికుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షుడు ఏనుగు రమేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.80 వేలు జమ చేసి ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్నారు.